:: " శ్రీమద్భగవద్గీత " - శ్రీ అన్నమాచార్య సంకీర్తన :: **(21.01.2021)**

**01.** పల్లవి : జోవచ్యుతానంద జోజో ముకుంద ।
రావె పరమానంద రామ గోవింద ॥ ॥ జోవచ్యుతానంద ॥

**02.** చరణం : నందు నింటను జేరి నయము మీఱంగ ।
చంద్రవదనలు నీకు సేవ చేయంగ ।
నందముగ వారింద్ల నాడుచుండంగ ।
మందులకు దొంగ మా ముద్దురంగ ॥ ॥ జోవచ్యుతానంద ॥

**03.** చరణం : పాలవారాశిలో పవళించినావు ।
బాలుగా మునుల కభయమిచ్చినావు ।
మేలుగా వసుదేవు కుదయించినావు ।
బాలుడై యుండి గోపాలుడైనావు ॥ ॥ జోవచ్యుతానంద ॥

**04.** చరణం : అంగుగా తాళ్ళపాకన్నయ్య చాల ।
శృంగార రచనగా చెప్పెనీ జోల ।
సంగతిక సకల సంపదల నీవేళ ।
మంగళము తిరుపట్ల మదనగోపాల ॥ ॥ జోవచ్యుతానంద ॥

- - -